ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

గాయత్రి వార్తలు
జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ శనివారం 14-03-2026 సంపుటి : 1 సంచిక :266 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

# సీఈసీ అభిశంసనకు విపక్షాల నోటీసులు

- ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తులో అధికార భాజపాకు ఎన్నికల సంఘం పక్షపాతంగా వ్యవహరిస్తోందని విపక్షాలు ఆరోపిస్తున్న విషయం తెలిసిందే.
- ఈ క్రమంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టేందుకు విపక్షాలు సిద్ధమయ్యాయి.
- ఈ మేరకు లోక్‌సభ, రాజ్యసభల్లో అభిశంసన తీర్మానం నోటీసులు అందజేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి.




నోటీసులపై 130 మంది లోక్‌సభ, 63 మంది రాజ్యసభ ఎంపీలు సంతకాలు చేసినట్లు సమాచారం.

## అమెరికా 'అబ్రహం లింకన్'పై దాడి..

# ప్రకటించిన ఇరాన్

అమెరికా విమాన వాహకనౌక అబ్రహం లింకన్‌పై దాడి చేశామని ఇరాన్ ప్రకటించింది. తమ బాలిస్టిక్ క్షిపణులు ఈ యుద్ధ విమానాన్ని ఢీకొట్టాయని వెల్లడించింది. దాంతో అది పనిచేయడం లేదని, గల్ఫ్ జలాల నుంచి వెనక్కి తగ్గిందని పేర్కొంది. అయితే అమెరికా ఈ ప్రకటనను తోసిపుచ్చింది. ఇరాన్‌పై అమెరికా చేస్తోన్న 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'కి ఈ నౌక మద్దతు ఇస్తూనే ఉందంటూ ఇరాన్ ప్రకటనలను ఖండించింది.



# తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం


- మంత్రివర్గ నిర్ణయాలు ఇలా..
- రాజధానిలో తెలుగు సంస్కృతిని చాటిచెప్పేలా రూ.119 కోట్లతో తెలుగు కల్చరల్ సెంటర్ నిర్మాణానికి ఆమోదం తెలిపారు.
- చిన్నతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా 17 వేల మందికి కొత్తగా ఉపాధి కల్పించాలని నిర్ణయించారు.
- దీనికోసం 3,500 సూక్ష్మ పరిశ్రమలకు రూ.300 కోట్ల ఆర్థిక సాయం అందించనున్నారు.
- మహిళా ఉద్యోగుల కోసం 'సఖీ నివాస్' పేరుతో పిల్లల సంరక్షణ సౌకర్యాలు కలిగిన హాస్టళ్లను ఏర్పాటు చేయనున్నారు.



ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన శుక్రవారం మంత్రివర్గ సమావేశం నిర్వహించారు. దీనిలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ముఖ్యంగా రాజధాని అమరావతి నిర్మాణం నుంచి సాగునీటి ప్రాజెక్టుల వరకు పలు అంశాలకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే.. సీఎం చంద్రబాబు నేతృత్వంలో శుక్రవారం జరిగిన ఏపీ మంత్రివర్గ సమావేశం రాష్ట్ర ప్రగతికి దిశానిర్దేశం చేసింది. అమరావతిలో ప్రతిష్ఠాత్మకమైన సచివాలయం, ప్రభుత్వ విభాగాధిపతుల (హెచ్‌ఓడీ) టవర్ల నిర్మాణ పనులను వేగవంతం చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఈ భవనాల్లో మెకానికల్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్ పనుల కోసం రూ.2,316 కోట్ల పరిపాలన అనుమతులను మంజూరు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. అమరావతిలో వివిధ సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పోలీసు శాఖలో 300 మంది హెడ్ కానిస్టేబుల్ పోస్టులను రిజర్వ్ సబ్ ఇన్ స్పెక్టర్ పోస్టులుగా అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఏపీ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్‌లో పోలవరం, మార్కాపురం జిల్లాలను చేర్చాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్నారు. పోలవరం ప్రాజెక్టులో కీలకమైన పనుల కోసం దాదాపు రూ.48 కోట్లను అదనంగా కేటాయించారు.

# జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం.. గిరిజన పల్లెలో పవన్ కళ్యాణ్ వేడుకలు.

- పాడేరు నియోజకవర్గం, నందిగరువు గ్రామంలో పవన్ పర్యటన
- ప్రధానమంత్రి జన్ మన్ (అడవితల్లి బాట) ద్వారా నిర్మించిన రోడ్ల పరిశీలన
- నిర్మాణం పూర్తయిన రహదారుల ప్రారంభోత్సవం
- ప్రజలతో మాటా-మంతి



జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం (మార్చి 14) వేడుకలను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ శ్రేణులు వేడుకలకు సిద్ధమయ్యారు. అయితే, ఈ ఏడాది పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవాన్ని గిరిపుత్రుల మధ్య జరుపుకోవాలని పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయించారు. రేపు (శనివారం) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నియోజకవర్గంలోని నందిగరువు గ్రామంలో పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో మంత్రి నాదెండ్ల మనోహర్ కూడా పాల్గొంటారు. గిరిజనుల కష్టసుఖాలను తెలుసుకుంటూనే, వారి మధ్యే పార్టీ ఆవిర్భావ వేడుకలను నిర్వహించనున్నారు.తొలుత ఓనూరు జంక్షన్ వద్ద జనసేన జెండాను పవన్ కళ్యాణ్ ఆవిష్కరిస్తారు. అనంతరం 'పీఎం జన్ మన్' (ప్రధాన మంత్రి జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్) పథకం కింద నిర్మించిన రోడ్లను ఆయన స్వయంగా పరిశీలిస్తారు. ఓనూరు జంక్షన్ నుంచి నందిగరువు వరకు నిర్మించిన 2.4 కి.మీ రహదారిని కాలి నడకన ప్రయాణిస్తూ పనుల నాణ్యతను తనిఖీ చేస్తారు. తర్వాత నిర్మాణం పూర్తయిన రహదారులను గిరిజనుల సమక్షంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమం పూర్తి అయిన తర్వాత నందిగరువు గ్రామ ప్రజలతో పవన్ కళ్యాణ్ ప్రత్యేకంగా భేటీ అవుతారు. వారి సమస్యలను అడిగి తెలుసుకునేందుకు 'మాటా-మంతి' కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. పర్యటన చివరలో గిరిజనులతో కలిసి పవన్ కళ్యాణ్ మధ్యాహ్న భోజనం చేస్తారు. అధ్యక్షుడి పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని మండల, నియోజకవర్గ కేంద్రాల్లో జనసైనికులు సేవా కార్యక్రమాలను చేపట్టనున్నారు. ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే పార్టీ ప్రధాన లక్ష్యమని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. మే 15 నాటికి సాగునీరు విడుదల చేయాలని, ఆ లోపు కాలువలు, డ్రెయిన్ల మరమ్మతుల కోసం 'జలధార' కార్యక్రమాన్ని ఏప్రిల్ 2 నుంచి 90 రోజుల పాటు చేపట్టాలని సీఎం ఆదేశించారు.కేబినెట్ అజెండా ముగిసిన తర్వాత సీఎం చంద్రబాబు గ్యాస్ సరఫరా, విద్యుత్ వినియోగంపై చర్చించారు. పశ్చిమాసియా సంక్షోభం కారణంగా గ్యాస్ కొరత ఏర్పడకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.

# ఉమ్మడి ఏపీ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూత



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డీజీపీ హెచ్‌జే దొర కన్నుమూశారు. గత కొంత కాలంగా ఆయన కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. ఇవాళ ఉదయం డయాలసిస్ చేయించుకునేందుకు నిమ్స్‌కు వెళ్లారు. తిరిగి ఇంటికి వెళ్లిన తర్వాత ప్రమాదవశాత్తు బాత్‌రూమ్‌లో పడిపోయినట్లు తెలుస్తోంది. కుటుంబ సభ్యులు మళ్లీ ఆయన్ను నిమ్స్‌కు తరలించగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.ఏపీలోని శ్రీకాకుళం జిల్లాలో 1943లో హెచ్‌జే దొర జన్మించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి ఎకనమిక్స్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన.. 1965లో ఐపీఎస్‌లో చేరారు. తన 40 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో వామపక్ష తీవ్రవాదాన్ని అరికట్టేందుకు, సమర్థవంతమైన పోలీసింగ్ ద్వారా హింసను తగ్గించేందుకు విశేష కృషి చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఆయన చేసిన విశిష్ట సేవలకు గానూ 'పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంట్రీ' అవార్డు లభించింది. ఐపీఎస్ శిక్షణ పూర్తి చేసుకున్న ఆయన హైదరాబాద్‌లో డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా తన ఉద్యోగ జీవితం ప్రారంభించారు. ఆ తర్వాత కృష్ణా జిల్లా ఎస్పీగా పని చేశారు. సీబీఐలో ఎస్పీగా పని చేసిన సమయంలో అంతర్రాష్ట్ర, ఆర్థిక నేరాలను ఛేదించడంలో నైపుణ్యం సంపాదించారు. స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గానూ, సీఐడీ హెడ్‌గానూ సేవలందించారు. 1996 నవంబర్‌లో ఏపీ డీజీపీగా నియమితులై.. ఫిబ్రవరి 2002 వరకు ఐదేళ్లకుపైగా ఆ పదవిలో కొనసాగారు. డీజీపీగా పదవీ విరమణ చేసిన తర్వాత, సెప్టెంబర్ 11, 2002న సెంట్రల్ విజిలెన్స్ కమిషన్‌లో విజిలెన్స్ కమిషనర్‌గా నియమితులయ్యారు. దీనికి ముందు ఆయన సీఐఎస్ఎఫ్ డైరెక్టర్ జనరల్‌గానూ సేవలందించారు. అవినీతి నిర్మూలన, ప్రభుత్వ యంత్రాంగంలో పారదర్శకత కోసం ఆయన కృషి చేశారు.

# నెక్ట్స్ జెన్ టెక్నాలజీతో అమరావతి బిట్స్

ఏపీ రాజధాని అమరావతిలో బిట్స్ పిలానీ నిర్మాణ ప్లాన్లను మంత్రి నారా లోకేశ్ పరిశీలించారు.
బిట్స్ పిలానీ ప్రతినిధులు లోకేశ్‌ను కలిసి ప్లాన్లు చూపించారు.
క్యాంపస్‌లో ఏఐ, డేటా సైన్స్, రోబోటిక్స్, కంప్యూటేషనల్ లింగ్విస్టిక్స్, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్ కోర్సులు ఉంటాయని ప్రతినిధులు వివరించారు.
రెండు దశల్లో 7 వేల మందికి అవకాశం కల్పించేలా నిర్మాణాలు ఉంటాయన్నారు.
క్యాంపస్‌పై ఐదేళ్లలో రూ.1000 కోట్లు పెట్టుబడి పెడతామని ప్రతినిధులు మంత్రికి తెలిపారు.



"నెక్ట్స్ జెన్ టెక్నాలజీలతో క్యాంపస్ నిర్మిస్తున్నాం. గ్రీన్ బిల్డింగ్, రెన్యువబుల్ ఎనర్జీ విధానాలు పాటిస్తున్నాం. ఇప్పటికే నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అమరావతి బిట్స్.. దేశంలోనే మొదటి ఏఐ క్యాంపస్ కానుంది. వ్యవసాయం, వాతావరణం, ఆరోగ్యం సంరక్షణ కోర్సులు ఉంటాయి" అని బిట్స్ ప్రతినిధులు లోకేశ్‌కు వివరించారు. సాధ్యమైనంత త్వరగా క్యాంపస్ ప్రారంభించేలా చూడాలని లోకేశ్ సూచించారు.

# పరీక్ష కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

పోలవరం నియోజకవర్గంలోని 10వ తరగతి విద్యార్థులకు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు పరీక్ష కిట్లు అందజేశారు. పదవ తరగతి విద్యార్థులు పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనేలా ప్రోత్సహించేందుకు సీబీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు పరీక్ష కిట్లను ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలలు,ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న సుమారు 2,555 మంది పదవ తరగతి విద్యార్థులకు ఈ పరీక్ష కిట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులకు పరీక్ష కిట్లను అందజేశారు. అనంతరం నూతిరామన్నపాలెం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నేరుగా విద్యార్థులకు పరీక్ష కిట్లను పంపిణీ చేసి వారికి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆశీర్వదించారు.విద్యార్థులకు అందజేసిన పరీక్ష కిట్లలో ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్‌లు, షార్పెనర్, జామెంట్రీ బాక్స్ వంటి పరీక్షలకు అవసరమైన అన్ని సామగ్రి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కిట్లు విద్యార్థులకు పరీక్షల సమయంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఒక ముఖ్యమైన మైలురాయిగా





నిలుస్తుందని అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుతూ ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని సూచించారు. కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవడం ద్వారా తమ కుటుంబానికి, సమాజానికి గౌరవం తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యకు అత్యంత ప్రాధాన్యం ఉందని, ప్రతి విద్యార్థి మంచి లక్ష్యాన్ని పెట్టుకొని ముందుకు సాగాలని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వం కూడా విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన సూచించారు.విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు సమాజం అందరూ కలిసి వారికి మార్గనిర్దేశం చేయాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# అన్నదాత సుఖీభవ పథకం-రైతన్నలకు వరం

**– జిల్లాలో మూడవ విడతగా రూ 89.85 కోట్లు 1,60,968 రైతులకు లబ్ధి**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**





అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్" మూడవ విడత కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తో పాటు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పాల్గొన్నారు.నూజివీడు నియోజకవర్గం 35,529 మంది రైతులకు రూ 19.77 కోట్లు, ముసునూరు మండలం 8,205 మంది రైతులకు రూ 4.64 కోట్లు నమూనా చెక్కులను మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా రైతులకు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటే.. రాష్ట్రం ఆనందంగా ఉంటుందన్నారు. తమ ప్రభుత్వం రైతుకి అన్నివిధాలుగా వెన్నంటి ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని రైతాంగానికి పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తున్నారన్నారు. ఈ పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ 6వేలు, రాష్ట్ర ప్రభుత్వం రూ 14 వేలు కలిపి మొత్తంగా రూ 20 వేలు సాయం మూడు విడతలుగా అందిస్తున్నామని తెలిపారు. రైతాంగం తరపున ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు రైతులు మీద, వ్యవసాయం మీద ఎంతో శ్రద్ధ ఉందని, దీని దృష్టిలో పెట్టుకుని చింతలపూడి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారని, దీనివల్ల ఈ ప్రాంత సుమారు 2 లక్షలు ఎకరాలకు సాగునీరు, 10 నుండి 15 వేలు మంది రైతులకు మేలు జరుగుతుందని, ఈ ప్రాంత భూములకు మంచి విలువ పెరుగుతాయని ఆలోచనతో ఆరోజు ఒక మంచి కార్యక్రమానికి చంద్రబాబు శ్రీకారం చుట్టారని అన్నారు. గత ప్రభుత్వం చింతలపూడి ప్రాజెక్టు పనులు గాలికి వదిలేసారని రూ 4 వేల కోట్లు బూడిదలో పోసిన పన్నీరు చేశారని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే చంద్రబాబుకి పేరు వస్తుందని గత పాలకులు విషపు ఆలోచనలుతో ప్రాజెక్టు పనులు పట్టించుకోలేదని అన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే చింతలపూడి ప్రాజెక్టుకు ఉన్న కేసులు సుప్రీంకోర్టులో రైతులకు అనుకూలంగా తీర్పు తేగలిగామని అన్నారు. త్వరలో చింతలపూడి ప్రాజెక్టు పనులు మొదలుపెట్టి ఈ ప్రాంత రైతులకు, ప్రజలకు చిరకాల కోరికను నెరవేర్చి తీరుతామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కాలువలు, చెరువులు, డ్రైన్ల నిర్వహణను పట్టించుకోని కారణంగా చిన్నపాటి వర్షాల కారణంగా గ్రామాలు ముంపునకు గురయ్యేవన్నారు. జలధార కార్యక్రమం కింద ఏప్రిల్ 1వ తేదీ నుండి 90 రోజులపాటు కాలువలు, చెరువులు, డ్రైన్ల నిర్వహణ పనులు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను రూ 1654 కోట్లను కూటమి ప్రభుత్వమే చెల్లించిందన్నారు. నాడు రైతులు పండిన ధాన్యమును సొమ్మును 6 నేలల వరకు రైతులకు జమ అయ్యేదికాదని, .నేడు కూటమి ప్రభుత్వంలో రైతులు ధాన్యమును నచ్చిన మిల్లుకు అమ్ముకోవడంతోపాటు 48 గంటల్లో బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వం రైతులకు మేలు చేసే ఇన్పుట్ సబ్సిడీ, సబ్సిడీపై వ్యవసాయ ఆధునిక యాంత్రికరణ పరికరాలు వంటివి ఎన్నో ఎగ్గొట్టి వ్యవసాయ శాఖను మూత వేసి రైతులను గాలికి వదిలేసిందన్నారు. నేడు కూటమి ప్రభుత్వం రైతు క్షేమం, సంక్షేమమే ధ్యేయంగా రైతు పక్షపాతిగా పనిచేస్తుందని అటువంటి మంచి ప్రభుత్వానికి రైతాంగం అంతా ఆశీర్వదించాలని మంత్రి కొలుసు పార్థసారథి కోరారు.జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ అర్హులు అయిన ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ-4 పిఎం కిసాన్ మూడవ విడత రూ 6 వేలు సాయం నేరుగా బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. ఎక్కడయినా ఒకటి లేక రెండు పడకపోయినా ఆందోళన చెందవద్దని, సంబంధిత సచివాలయంలో గాని తహశీల్దారు కార్యాలయంలో సంప్రదించాలని వెనువెంటనే జమ అయ్యేలా చూస్తామని అన్నారు. ఈ పంట నమోదు ఆన్లైన్ అగుటవలన వ్యవసాయ రంగంలో ఎటువంటి ఇబ్బందులు ఉండవని తెలిపారు. ప్రతి రైతు టెక్నాలజీని ఉపయోగించి వ్యవసాయం చెయ్యాలని, డ్రోన్లు, ఆధునిక సాంకేతిక యంత్ర పరికరాలు సబ్సిడితో పొందవచ్చునని తెలిపారు. 40 డ్రోన్ల పంపిణీ లక్ష్యానికి గాను 52 డ్రోన్లు రైతులకు అందించామన్నారు. పకృతి వ్యవసాయం వైపు రైతులు అడుగులు వెయ్యాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలసాయం పొందవచ్చునని అన్నారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు ఆరోగ్య వంతమైన సమాజాలుగా తీర్చిదిద్దుటకు రైతులు తమ వంతు పాత్ర నిర్వహించాలని అన్నారు. వ్యవసాయం చేయాలంటే ఎన్నో అవకాశాలు ఉన్నాయని, వాటిని అందుపుచ్చుకుని ప్రతి రైతు లాభసాటి వ్యవసాయాన్ని చేసుకోవాలని సూచించారు. కోకో, ఆయిల్ ఫామ్ లు వేసుకుని రైతులు అధిక లాభాలు పొందాలని, రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర ప్రభుత్వం తరపున సహాయ, సహకారాలు అందించుటకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. నూజివీడు మామిడికి ఉన్న ఇబ్బందులను తొలగించి నూజివీడు మామిడి బ్రాండు ఇమేజీని మరింత పెంచేలా కృషి చేస్తామని, మామిడి రైతులకు 30 లక్షల ఫ్రూట్ కవర్లు అందిస్తున్నామన్నారు. అన్నారు. జిల్లాలో 500 వుడ్ ప్రాసెసింగు యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా నిర్ణయించమని, యువతీ, యువకులు ముందుకు రావాలని, కావలసిన మౌలిక సదుపాయాలు యుద్ధప్రాతిపదికన మంజూరు చేస్తామని తెలిపారు. జిల్లాలో రైతులు పండిస్తున్న లేదా తయారు చేయుచున్న సేంద్రియ సహజ సిద్ధమైన ఉత్పత్తులు రైతు వివరాలను ఆన్లైన్ ప్లాట్ఫామ్ (వెబ్ పోర్టల్) "ఏలూరు రైతు సంపద". ఈ పోర్టల్ నందు పొందుపరచడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన ఆన్లైన్ ప్లాట్ఫామ్ (వెబ్ పోర్టల్) "ఏలూరు రైతు సంపద" ఈ పోర్టల్ ను వినియోగించు కోవాలని కోరారు. ఈ పోర్టల్ నందు సింద్రీయ మరియు సహజ సిద్ధమైన వివిధ రకాల బియ్యం, తేనే, పసుపు, మిరియాలు, పచ్ఛళ్ళు, గృహ వినియోగ వస్తువులు ఉంచటం జరిగినది. ఆసక్తి కలిగిన వారు ఈ లింకు https://www.eluraryth usampada.in / ద్వారా క్రయవిక్రయాలు జరపవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ శాఖ జెడి షేక్ హబీబ్ భాష, ఉద్యానవన శాఖ అధికారి షాజా నాయక్, ఎంఐపి పీడీ రామ్మోహన్, ఎంపిపి కె. భవాని, సర్పంచ్ రాధిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, ఉద్యానవన రైతులు ఏర్పాటుచేసిన స్టాల్స్ ను మంత్రి పార్థసారధి, కలెక్టర్ వెట్రిసెల్వి పరిశీలించారు.

# పోలవరం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే, ట్రైకార్ చైర్మన్

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

పోలవరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలించేందుకు పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బోరగం శ్రీనివాస్‌తో కలిసి ప్రాజెక్టు నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనుల స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకొని, పనులు వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారులు ఎమ్మెల్యేకు ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన ప్రస్తుత పరిస్థితులు, జరుగుతున్న పనుల పురోగతి, భవిష్యత్తు కార్యాచరణపై సవివరంగా చెప్పారు.ముఖ్యంగా స్పిల్‌వే, గేట్ల అమరిక, కాలువల నిర్మాణం, మిగిలిన పనులపై చేపడుతున్న చర్యల గురించి వివరించారు. ఎమ్మెల్యే ఈ పనులను సమీక్షిస్తూ నాణ్యతతో పాటు వేగం కూడా ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి అత్యంత కీలకమైన ప్రాజెక్టుగా నిలుస్తుందని అన్నారు. గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు తాగునీటి అవసరాలను కూడా తీర్చగల గొప్ప ప్రాజెక్టు ఇదని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజల ఎన్నో సంవత్సరాల కల అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.ప్రభుత్వం





అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైన నిధులను సమకూర్చి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి రాష్ట్ర ప్రజలకు అంకితం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.పోలవరం ప్రాజెక్టు పూర్తయితే గోదావరి జలాలను సమర్థవంతంగా వినియోగించుకోవడంతో పాటు రాష్ట్రంలోని అనేక జిల్లాలకు సాగునీరు అందుతుందని, రైతులకు ఇది ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత రైతుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని, వ్యవసాయ రంగానికి కొత్త ఊపిరి అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోలవరం టిడిపి మండల అధ్యక్షులు మంగిన కొండ, నీటి సంఘం అధ్యక్షులు పాదం ప్రసాద్, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

**– మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు**



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

బుట్టాయగూడెం పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులను పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు ఉచితంగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాలరాజు గారు మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాలను స్పష్టంగా పెట్టుకొని కష్టపడి చదివితే తప్పకుండా మంచి ఫలితాలు సాధించగలరని అన్నారు.. రాబోయే 10వ తరగతి పరీక్షలను ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో రాయాలని సూచించారు,మంచి మార్కులు, మంచి ర్యాంకులు సాధించి ఉన్నత చదువులు అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదిగి తమ తల్లిదండ్రులకు, గురువులకు, తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు...అలాగే విద్యార్థుల భవిష్యత్తు ఉన్నతంగా ఉండాలని కోరుతూ వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఎప్పుడూ ముందుంటామని తెలిపారు బాలరాజు తెలియచేసారు.. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థికి ఎమ్మెల్యే సాయం

**– ల్యాప్ టాప్ అందించిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి.**



**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**

తల్లిదండ్రులు లేని ఓ పేదవిద్యార్థికి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అండగా నిలిచారు.ద్వారకాతిరుమల మండలం సి.హెచ్. పోతేపల్లి గ్రామానికి చెందిన బక్క తరుణ్ విష్ణు కుమార్ అనే నిరుపేద ఇంజనీరింగ్ విద్యార్థి జీవితం ఎంతో విషాదకరం. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయి, ఎంతో కష్టపడి పెంచిన తల్లిని కూడా ఇటీవల కోల్పోయాడు. తల్లిదండ్రులు లేక అనాథగా మిగిలిన ఆ విద్యార్థి చదువు కొనసాగించడం చాలా కష్టంగా మారింది.ఈ విషయం తెలుసుకున్న గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు అతన్ని చేరదీశారు.భవిష్యత్తు ఆగిపోకూడదని భావించి, తన సొంత నిధులతో కాలేజ్ ఫీజు చెల్లించి, చదువుకు ఎంతో అవసరమైన ల్యాప్ టాప్‌ను కూడా అందజేశారు.ఒక అనాథ విద్యార్థికి అండగా నిలిచి, అతని భవిష్యత్తుకు వెలుగునిచ్చిన ఆ ఎమ్మెల్యే చేసిన సాయం నిజంగా మనసును తాకే విషయమని, నియోజకవర్గ వర్గానికే ఆదర్శమని ఎమ్మెల్యే ను స్థానికులు కొనియాడారు.

# 20ఏళ్లు కష్టపడితే 80ఏళ్లు ఉజ్వల భవిష్యత్తు

**– గుడ్ టచ్...బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించిన ఏఎస్పీ ఆర్.సుస్మిత**

**గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్**




చింతలపూడి జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థిని, విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించిన జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత పలు అంశాలలో అవగాహన కల్పించారు. 20 ఏళ్లు కష్టపడితే, 80 ఏళ్ల ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సూచించారు.తల్లిదండ్రుల ఆశయాలను నెరవేరుస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలి అని విద్యార్థుల్లో స్ఫూర్తి నింపారు.రానున్న బోర్డు పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించాలంటే సబ్జెక్టు లపై పట్టు సాధించాలని, ఏవైనా సందేహాలు ఉంటే ఏమాత్రం సంకోచించకుండా ఉపాధ్యాయుల ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని కేవలం జ్ఞాన సముపార్జనకే వాడాలని, సోషల్ మీడియా మాధ్యమాల కు దూరంగా ఉండాలని కోరారు. టెక్నాలజీకి బానిసలై భవిష్యత్తును పాడు చేసుకోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా సమయంలో ఉపయోగించుకునేలాగా ప్యాడ్ పెన్నులను విద్యార్థిని విద్యార్థులకు అంద చేసినారు చిన్నారులు, బాలికలకు 'గుడ్ టచ్ – బ్యాడ్ టచ్' పట్ల అవగాహన కలిగి ఉండాలని, ఏదైనా అసౌకర్యం కలిగితే తక్షణమే డయల్ 112 కు సమాచారం అందించాలని పోలీస్ అధికారులు సహాయం అందిస్తారని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో చింతలపూడి ఇన్‌స్పెక్టర్ క్రాంతి కుమార్, ఎస్.ఐ సతీష్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవ తరగతి వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద నిషేధాజ్ఞలు అమలు

**- ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్**



గాయత్రి వార్తలు: పదవ తరగతి పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఈస్ట్ డీసీపీ తెలిపారు. జిల్లా పరిధిలోని పరీక్ష కేంద్రాల వద్ద శాంతిభద్రతల రక్షణ లో భాగంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు చేయనున్నట్లు తెలిపారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మొత్తం 150 పరీక్ష కేంద్రాల్లో( హన్మకొండ 64,వరంగల్ 47, జనగామ 39) రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ఉదయం 09:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్షల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలుగా ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని డీసీపీ తెలిపారు. 1. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమికూడరాదు. 2. సభలు, సమావేశాలు, ర్యాలీ లు, ధర్నాలు నిషేధం. 3. పరీక్ష కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు తేది రేపటి నుండి ఏప్రిల్ 16 నుండి 2026 వరకు ప్రతిరోజూ ఉదయం 06:00 గంటల నుండి మధ్యాహ్నం 02:00 గంటల వరకు మూసివేయాలని డీసీపీ ఆదేశించారు.ఎవరైనా ఈ ఉత్తర్వులను అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయని డీసీపీ హెచ్చరించారు.

## మండలంలోపరీక్షలకు పగడ్బందీగా ఏర్పాట్లు

గాయత్రి వార్తలు:



పుల్కల్ మండలంలో పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో శంకర్ తెలిపారు. రేపటి నుంచి ప్రారంభమయ్యే పరీక్షల కోసం రెసిడెన్షియల్, మోడల్ స్కూల్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 413 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా, పర్యవేక్షణ కోసం 35 మంది సిబ్బందిని నియమించారు. విద్యార్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని ఆయన సూచించారు.

## రైతుల పంటలకు నీరు అందేలా వెంటనే చర్యలు చేపట్టాలి

**- సింగారం వద్ద డి-8 కెనాల్ ను పరిశీలించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**



గాయత్రి వార్తలు: శుక్రవారం హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం సింగారం గ్రామ శివారులోని డి 8 కెనాల్ ను అధికారులతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరిశీలించారు.సింగారం వద్ద కెనాల్ గెట్ కిందకు వేసి వెల్డింగ్ చేయడం వల్ల సంగెం మండలంలోని ఆశాలపల్లి, గవిచర్ల, మచంద్రపురం,షాపురం,కొత్తగూడెం, గ్రామాలకు కెనాల్ నీరు రావడం లేదని ఆయా గ్రామాల సర్పంచులు,రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఆయా గ్రామాల రైతులకు కెనాల్ నీరు అందే విదంగా అదికారులు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం



గాయత్రి వార్తలు: జమ్మికుంట మున్సిపాలిటీ 22వ వార్డులోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 22వ వార్డు కౌన్సిలర్ మంద రాధ చిన్నారులకు అన్నప్రాసన చేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 8వ వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్ హాజరై చిన్నారులకు ఆశీస్సులు అందించారు. చిన్నారుల ఆరోగ్యకరమైన భవిష్యత్తు కోసం అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ గుల్లి స్వరూప, టీఆర్ఎస్ పార్టీ 22వ వార్డు అధ్యక్షుడు మంద రాజేష్, ఆర్పీ ఉమా, హెల్త్ డిపార్ట్మెంట్‌కు చెందిన మంజుల, ఆశా వర్కర్ వడ్లూరు రమతో పాటు చిన్నారుల తల్లులు మరియు 22వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.అంగన్వాడీ కేంద్రంలో చిన్నారుల ఆరోగ్యం, పోషణ కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందని స్థానికులు తెలిపారు

# ఘనంగా కవయిత్రి మొల్ల జయంతి

**- ఘనంగా నివాళులు అర్పించిన అడిషనల్ ఎస్పీ సూర్య చంద్ర రావు**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై జిల్లా అదనపు ఎస్పీ ఎన్ సూర్య చంద్ర రావు కుమ్మరి మొల్ల చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మాట్లాడుతూ మొల్ల అసలు పేరు ఆతుకూరి మొల్ల మాంబ. ఆమె 16వ శతాబ్దపు తెలుగు కవయిత్రి. తెలుగు లో తాను రాసిన రామాయణం మొల్ల రామా యణంగా ప్రసిద్ధి చెందిందన్నారు.మొల్ల శ్రీ కృష్ణదేవరాయల కాలంలోనే ఆమె ప్రసిద్ధిచెందిందని తెలిపారు. ఇక మొల్ల రచనలను చదివిన వారు మొల్ల రచనా శైలి చాలా సరళ మైందని, రమణీయమై నదని,రామాయణాన్ని అతి సులువైన పదాల తో తెలుగులో రాసి తన సరళమైన పద జాలానికి అందరూ ముగ్దులయ్యేల చేసిన కవయిత్రి మొల్ల అని కొనియాడారు.ఆమె రాసిన రామాయణం 'మొల్ల రామాయణం గా ఎంతో ప్రసిద్ధి చెందిందని,రామాయణాన్ని తెలుగులో రాసిన తొలి కవయిత్రిగా కూడా ఆమె ఎంతో పేరు ప్రఖ్యాతులు గాంచింది. అందుకే ప్రభుత్వం ఇప్పుడు మొల్ల జయంతి అయిన మార్చి 13వ తేదీని రాష్ట్ర ఉత్సవంగా చేయాలని నిర్ణయించి ఆదేశాలు విడుదల చేసింది అని తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఆర్ అదనపు ఎస్పీ శ్రీ జి ముని రాజా , ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు, ఏ ఆర్ ఆర్ ఐ సతీష్, పోలీస్ ప్రధాన కార్యాలయం ఏ ఓ షేక్ మస్తాన్, పోలీస్ సిబ్బంది,పోలీస్ ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు,విద్యార్థులకు కవయిత్రి మొల్ల మాంబ జీవితం ఆదర్శం

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ కవయిత్రి మొల్లమాంబ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. కవయిత్రి మొల్ల మాంబ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని నేటి యువత విద్యార్థిని విద్యార్థులు స్ఫూర్తి పొందాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా. ఎంజే. అభిషేక్ గౌడ అన్నారు. శు క్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొల్లమాంబ జయంతిని అధికారంగా నిర్వహించేందుకు ఆదేశాలు జారీ చేసిందన్నారు. రామాయణాన్ని సరళమైన భాషలో అందరికీ అర్థమయ్యేలా తక్కువ వ్యవధిలో రచించిన గొప్ప కవయిత్రి అని కొనియాడారు. ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని సాహసోపేతంగా రామాయణం రచించారన్నారు. మారుమూల ప్రాంతం నుండి నుండి వచ్చిన కవియత్రి అని ఆమె పేరుతో ప్రభుత్వం పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో



జిల్లా రెవిన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, జిల్లా బిసి సంక్షేమ శాఖ అధికారి ఆర్.వి.నాగరాణి, బి.సి. కార్పోరేషన్ ఈడి ఎన్. పుష్పలత, సెట్ వెల్ సీఈఓ ప్రభాకరరావు, సమగ్ర శిక్షా ఏపిడి పంకజ్ కుమార్,ఎంఐపి పీడీ రామ్మోహన్, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, కలెక్టరేట్ సూపెరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ బాధ్యతల స్వీకరణ

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



ఏపీ హై కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. హై కోర్టు మొదటి కోర్టు హాల్ లో న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ చేత హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ లీసా గిల్ పంజాబ్, హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా పనిచేస్తూ ఏపీ హై కోర్టుకు బదిలీపై వచ్చారు. ఏపీ హై కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధీరజ్ సింగ్ ఠాకూర్ ఏప్రియల్ నెలలో పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో...ఏపీ హై కోర్టుకు మొదటి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ లీసా గిల్ వ్యవహరించనున్నారు.జస్టిస్ లీసా గిల్ స్వస్థలం చండిగఢ్ కాగా పంజాబ్ యూనివర్సిటీ నుండి ఎల్ఎల్ బి, ఎల్ ఎల్ ఎం పూర్తి చేశారు.1990లో న్యాయవాదిగా పంజాబ్ హర్యానా హై కోర్టు లో ప్రాక్టీస్ ప్రారంభించారు.2014 మార్చి 31న పంజాబ్ హర్యానా హై కోర్టు న్యాయమూర్తిగా నియామకం అయ్యారు. ఈకార్యక్రమంలో హై కోర్టు న్యాయమూర్తులు,అడిషినల్ సొలిసిటర్ జనరల్ చల్లా ధనుంజయ్,అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, అడ్వకేట్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ కేవీ రఘు కుమార్, బార్ కౌన్సిల్ ఛైర్మన్ ద్వారకానాథ్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ లక్ష్మీ నారాయణ, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైద్యం శాంతారాం కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోట చంద్రశేఖర్



శ్రీకాళహస్తి, మార్చి-13, గాయత్రి వార్తలు: రిపోర్టర్ : మునిరత్నం

తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు వైద్యం శాంతారాం పుట్టినరోజు సందర్భంగా శ్రీకాళహస్తి అర్ధనారీశ్వర స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఆయనను తిరుమల పద్మావతి అతిథి గృహంలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి చిత్రపటం,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సాధికార సమితి నాయకులు వినుకొండ ధనంజయ, వినుకొండ ఆనంద్, డి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## వృద్ధాశ్రమంలో అన్నదానం - ఉచిత ఆరోగ్య పరీక్షలు

శ్రీకాళహస్తి, మార్చి13, గాయత్రి వార్తలు:

ల్యాబ్ టెక్నీషియన్స్ డే సందర్భంగా పట్టణంలోని ల్యాబ్ టెక్నీషియన్స్ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగారమ్మ ఆలయం సమీపంలో ఉన్న వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం చేపట్టి వృద్ధులకు భోజనాన్ని అందించారు.ఈ సందర్భంగా వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులకు అవసరమైన వాటర్ ప్యూరిఫైయర్‌ను కూడా అందజేశారు. అంతేకాకుండా అక్కడ ఉన్న వృద్ధులందరికీ ఉచితంగా రక్తపోటు (బీపీ), రక్తంలో చక్కెర (షుగర్) పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితిని పరిశీలించారు.వృద్ధులు కూడా ల్యాబ్ టెక్నీషియన్స్ చేసిన సేవను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హబీబ్, వేణు, షకీల్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లమల అడవి ప్రాంతంలో కిలోమీటర్ల మేరకు వ్యాపించిన మంటలు

**- ఫర్హాబాద్ నుండి వటవర్లపల్లి వరకు అగ్నికి అటవీ ఆహుతి**

గాయత్రి వార్తలు:
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం అమ్రాబాద్ మండలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ గా పిలవబడే నల్లమల అడవిలో శుక్రవారం మళ్లీ కార్చిచ్చు చెలరేగింది.



అమ్రాబాద్ మండలం ఫరహాబాద్ నుంచి వటవర్లపల్లి వరకు అగ్నికి అటవీ ఆహుతి అవుతుంది. కొన్ని కిలోమీటర్లు రా మేరకు వ్యాపించిన మంటలతో స్థానికులు మరియు శ్రీశైలం ప్రధాన రహదారిలో వెళ్లే ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు రంగంలోకి దిగి స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు మంటలను అదుపులోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టారు. మంటల్లో చిక్కుకొని వందలాది మూగజీవాలు ప్రాణాలు కోల్పోవటం పట్ల ప్రకృతి ప్రేమికులు ఆందోళనను వ్యక్తం చేస్తున్నారు. అడవి తల్లి లాంటిది అని అటవీ సంపదను రక్షిస్తేనే భవిష్యత్తు ఉంటుందని అటవీశాఖ అధికారులు విన్నవించుకున్నారు. అడవుల్లో సుడిగాలుల వల్ల మంటలు వ్యాపించే అవకాశం ఉన్నందున అటవీశాఖ సిబ్బంది అన్నివేళలా అప్రమత్తంగా ఉన్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో దోమల పెంట రేంజ్ ఆఫీసర్లు మరియు బీట్ ఆఫీసర్లు, ఫైర్ వాచర్లు తదితరులు పాల్గొన్నారు.

# అమ్రాబాద్ మండలంలో పలు గ్రామాలలో స్థానిక ఎమ్మెల్యే పర్యటన

**- మహిళా కూలీలతో ముచ్చటించిన ఎమ్మెల్యే**



గాయత్రి వార్తలు:
నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అమ్రాబాద్ మండలంలోనీ కుమ్మరోనిపల్లి , మాధవానిపల్లి గ్రామాలలో పర్యటించారు. వివిధ కారణాలతో మరణించిన వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అదేవిధంగా అమ్రాబాద్ మండలంలోని ఉప్పునుంతల గ్రామంలో రోడ్డు మార్గాన వెళుతున్న వ్యవసాయ కూలీలను గమనించిన స్థానిక ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ తన వాహనాన్ని ఆపి కూలీలతో కొద్దిసేపు ముచ్చటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మరియు ఉచిత సిలిండర్ తదితర పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరి నారాయణ గౌడ్, ఎంపీటీసీ దాసరి శీను, యూత్ కాంగ్రెస్ నాయకులు అంబలి మహేష్, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అంత్యోదయ కార్డు లబ్ధిదారులకు తప్పక రేషన్ బియ్యం ఇవ్వాల్సిందే

**- గుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, కమిటీ సభ్యులు శారద**



గాయత్రి వార్తలు:
అంత్యోదయ కార్డులో ఉన్న లబ్ధిదారులకు తప్పక రేషన్ బియ్యం ఇవ్వాలని అలా ఇవ్వని రేషన్ షాపులను సీజ్ చేస్తామని ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస రెడ్డి, కమిషన్ సభ్యులు శారద అన్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో నిత్యవసర సరుకుల దుకాణాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు అంత్యోదయ కార్డులకు రేషన్ బియ్యం అందజేస్తున్నారా లేదా అని ఆరా తీయగా ఇవ్వడం లేదని తెలిసి ఎందుకు ఇవ్వడం లేదని కమిషన్ చైర్మన్ ప్రశ్నించగా అందరూ అంత్యోదయ కార్డులు ప్రకారమే రేషన్ బియ్యం ఇవ్వాలని అడుగుతున్నారని అందుకే ఇవ్వడం లేదని డీలర్ సమాధానం ఇవ్వడంతో వారిపై మండిపడ్డారు. అలా ఇవ్వని షాపును రద్దు చేయాలని అధికారులు ఆదేశించారు. పేదలకు అందించాల్సిన రేషన్ బియ్యాన్ని ఇవ్వకపోవడాన్ని కమిషనర్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా అందుకు అంత్యోదయ యాక్టివ్ ప్రకారం లబ్ధిదారులకు రేషన్ బియ్యం ఇవ్వకపోతే ఆ నష్టాన్ని సంబంధిత అధికారులు మరియు డీలర్ బాధ్యత ఉంటుందని హెచ్చరించారు.

# రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదు..

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం**

గాయత్రి వార్తలు:
కామారెడ్డి జిల్లా శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఆశిష్ సాంగ్వాన్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి (ఎల్పిజి) లభ్యతను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు , డిస్ట్రిబ్యూటర్లతో సమన్వయం చేసుకొని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. నిల్వ కేంద్రాలు , డిస్ట్రిబ్యూటర్ల గోదాముల్లో (ఎల్పిజి )స్టాక్ పరిస్థితిని ప్రతిరోజూ సమీక్షించడం తో పాటు నిల్వ ఉంచడం, మళ్లింపు, బ్లాక్ మార్కెటింగ్ , అనధికార వినియోగాన్ని కట్టడి చేయాలని సూచించారు. అవసరమైతే ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ కింద కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లా స్థాయిలో డిస్టిక్ ఎనర్జీ సప్లై మోనిటరింగ్ కమిటీ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీకి జిల్లా కలెక్టర్ ఽ జిల్లా మేజిస్ట్రేట్ చైర్మన్‌గా, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి కన్వీనర్‌గా ఉండగా, పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు, రవాణా శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, వ్యవసాయ శాఖ, విద్యా శాఖ, సంక్షేమ శాఖలు, (ఎల్పిజి) డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ ప్రతినిధులు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ (ఎల్పిజి) డిస్ట్రిబ్యూటర్లు వారి డెలివరీ సిబ్బంది వినియోగదారుల నుండి అదనపు ధరలు వసూలు చేయకూడదని, వినియోగదారులకు సరిపడా (ఎల్పిజి) సిలిండర్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సంక్షేమ సంస్థలు తమ వద్ద ఉన్న (ఎల్పిజి) స్టాక్ లభ్యతను ప్రతిరోజూ పర్యవేక్షించాలని సూచించారు. గృహ వినియోగ (ఎల్పిజి) సిలిండర్లను వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం , నిల్వ ఉంచడం (హోర్డింగు) వంటి చర్యలను కట్టడి చేయాలని, అలాంటి వారిపై ఎసెన్షియల్ కమోడిటీస్ యాక్ట్ 1955 లోని సెక్షన్ 6ఏ కింద కేసులు నమోదు చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. అంతకుముందు రాష్ట్రంలో ఎల్.పి.జి గ్యాస్ సరఫరాపై వినియోగదారులు గందరగోళం చెందుతున్న దృష్ట్యా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం డాక్టర్ బి.ఆర్.అంబెద్కర్ సచివాలయంలో సహచర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర లతో కలిసి జిల్లాల కలెక్టర్లు,ఎస్.పి లు,పోలీస్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు అమెరికా-ఇరాన్ కు జరుగుతున్న యుద్ధం నేపథ్యంలో రాష్ట్రంలో గ్యాస్ కొరత ఏర్పడినట్లు జరుగుతున్న ప్రచారంలో ఎటువంటి వాస్తవం లేదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో లేని పోనీ అపోహలు సృష్టించి వారిని గందరగోళంలో పడేసేలా జరుగుతున్న ప్రచారంపై అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఎల్.పి.జి గ్యాస్ సరఫరా విషయంలో ఎటువంటి గందరగోళానికి గురి కావొద్దని,గృహ వినియోగదారులకు సరిపడా సరఫరా చేస్తామని భరోసా ఇచ్చారు. సోషల్ మీడియా వేదిక ద్వారా జరుగుతున్న తప్పుడు ప్రచారంతోటే కృత్రిమంగా గ్యాస్ కొరత సృష్టించేందుకు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తీవ్రస్థాయిలో తిప్పి కొట్టారు. ఇటువంటి గందరగోళం ఏర్పడినందునే రోజు వారిగా 72% బుకింగ్స్ జరుగుతున్నాయని అయితే గృహ వినియోగదారులతో పాటు ఆసుపత్రులకు , విద్యాసంస్థలకు,



వృద్దాశ్రమలకు,ప్రభుత్వ సంస్థలకు ప్రాధాన్యత క్రమంలో సరఫరా చేసేందుకు ప్రభుత్వం సన్నద్ధంగా ఉందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 810 ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్ల ద్వారా గ్యాస్ సరఫరా జరుగుతుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కోటి 29 లక్షల ఎల్.పి.జి కనెక్షన్లు ఉండగా రోజు వారిగా 2.5 లక్షల సిలిండర్ల సరఫరా జరుగుతుందని ఆయన వివరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలోనీ బాట్లింగ్ ప్లాంట్లలో గ్యాస్ కొరత ఉన్నట్లు ఎక్కడా నమోదు కాలేదని ఆయన తెలిపారు. అపోహాలను అడ్డుపెట్టుకుని బ్లాక్ చేయాలని చూస్తే ప్రభుత్వం ఎంత మాత్రం ఉపేక్షించదని, కఠినమైన చర్యలకు ఉపక్రమిస్తుందని ఆయన హెచ్చరించారు. తాజాగా జరుగుతున్న ప్రచారాన్ని అడ్డుపెట్టుకొని అక్రమంగా గ్యాస్ నిలువ చేయడం,అక్రమంగా మళ్లించడం ,బ్లాక్ మార్కెటింగ్ కు పాల్పడడం వంటి చర్యలకు పాల్పడిన వారిని ఇప్పటి వరకు 288 కేసులు నమోదు చేశామన్నారు. ఎల్.పి.జి డిస్ట్రిబ్యూటర్లు ఇదే విదంగా ప్రవర్తిస్తే మరిన్నీ కఠిన చర్యలకు ఉపక్రమించాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు,ఎస్.పి లు,పోలీస్ కమీషనర్లకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. ఆయా జిల్లాల్లో కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక అధికారుల కమిటీ ఏర్పాటు చేసి రోజువారీ నిల్వలు,సరఫరా పరిస్థితిని సమీక్షించాలని ఆయన సూచించారు. పట్టణ ప్రాంతాల్లో 25 రోజుల కొకసారి ,గ్రామీణ 45 రోజులకు ఒకమారు ఎల్.పి.జి బుక్ చేసుకోవాలని ఆయన గ్యాస్ వినియోగదారులకు సూచించారు. అపోహలను నమ్మి అవసరానికి మించి సిలిండర్లు బుక్ చేసుకోవొద్దని,గృహా వినియోగ దారులకు సరిపడా గ్యాస్ సరఫరా చేస్తామని, ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షిస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తిచేశారు.
.

# ప్రపంచ వినియోగదారుల దినోత్సవం..

**- జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఆధ్వర్యంలో మినీ సమావేశం**

గాయత్రి వార్తలు:
ప్రపంచ వినియోగదారుల దినోత్సవం జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆధ్వర్యంలో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వినియోగదారుల స్వచ్ఛంద సంస్థలు, జిల్లా సివిల్ సప్లైస్ అధికారి (డి.సి.ఎస్.ఓ.), లీగల్ మెట్రాలజీ అధికారులు, ఫెయిర్ ప్రైస్ షాప్ ( ఎఫ్.పి.ఎస్.) డీలర్లు ,ఎల్పీజీ (ఎల్పిజి) డీలర్లు



పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు అవగాహన అత్యంత ముఖ్యమని తెలిపారు. వినియోగదారులు వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేసే సమయంలో బిల్లు తీసుకోవడం, నాణ్యత ప్రమాణాలు పరిశీలించడం , సరైన తూకాలు-కొలతలు ఉన్నాయా అనే విషయాలను నిర్ధారించుకోవాలని సూచించారు. లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు సరైన తూకాలు కొలతల వినియోగం, ధృవీకరించిన కొలత పరికరాల ప్రాముఖ్యతపై వివరించారు. జిల్లా సివిల్ సప్లైస్ అధికారి ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ( పి.డి.ఎస్.) ద్వారా నిత్యావసర సరుకులు పారదర్శకంగా అందించేందుకు శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఎఫ్‌పీఎస్ డీలర్లు ఎల్పీజీ డీలర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ వినియోగదారులకు సమయానికి సేవలు అందించాలని సూచించారు. వినియోగదారుల సంఘాలు ప్రజల్లో అవగాహన కల్పించడంలో చురుకుగా పాల్గొనాలని కూడా కోరారు. ఈ సంవత్సరపు ప్రపంచ వినియోగదారుల దినోత్సవ థీమ్ "సురక్షిత ఉత్పత్తులు -- నమ్మకమైన వినియోగదారులు"అని పేర్కొంటూ, వినియోగదారులకు సురక్షితమైన ఉత్పత్తులు అందేలా న్యాయమైన వాణిజ్య పద్ధతులు అమలు అయ్యేలా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

# అంగన్వాడి కేంద్రం, జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆకస్మిక తనిఖీ

**- నాణ్యత మైన భోజనం, విద్యను అందించాలని సూచన**

గాయత్రి వార్తలు:
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గంలోని అంగన్వాడి కేంద్రాన్ని ఫుడ్ కమిషన్ చైర్మన్ అకాస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా చింతల్ బస్తీలో ఉన్న అంగన్వాడి కేంద్రం గత నెల రోజుల నుంచి మూతపడి ఉందని కమిషన్ చైర్మన్ సభ్యులకు ఫిర్యాదు చేసిన విషయం తెలుసుకొని




అకాస్మిక తనిఖీలు చేపట్టామని ఆయన తెలిపారు. తదుపరి సివిల్ సప్లై గోదాంకు వెళ్లి పరిశీలించిన అనంతరం జిల్లా పరిషత్ బాలికొన్నత పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజనం కొంతమంది విద్యార్థులు ఇంటి నుంచి తెచ్చుకొని తింటున్నారని తెలిసిన తరుణంలో స్కూల్లో సరిగ్గా ఉండడం లేదా ఎందుకు ఇంటి నుంచి భోజనం తెచ్చుకుంటున్నారని విద్యార్థులను అడిగారు. తదుపరి విద్యార్థులకు అందించే మిడ్ డే మీల్స్ భోజనాన్ని పరిశీలించి వండిన కూరలు సరిగ్గా లేకపోవడంతో మీ పిల్లలకు ఇలానే భోజనం పెడుతున్నారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫుడ్ కమిషన్ చైర్మన్ తో పాటు ఆర్డిఓ యాదగిరి, డిటిడిఓ ఫిరంగి, డీఈవో రమేష్, తాసిల్దార్ సైదులు, జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత – ముఖ్య గమనిక

గాయత్రి వార్తలు:
ఝరాసంగం పరిధిలోని మాచ్ నూర్ గ్రామ శివారులో కేవీ స్కూల్ చౌరస్తా మరియు కృష్ణాపూర్ రోడ్డు గుండా ప్రయాణించే వాహనదారులందరికీ విన్నపం. ఝరాసంగం ఎస్సై క్రాంతి కుమార్ పాటిల్ ఇటీవల ఈ ప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి మరియు ప్రజల ప్రాణరక్షణను దృష్టిలో ఉంచుకుని, రోడ్డు భద్రతా



నిబంధనల ప్రకారం కొత్తగా స్పీడ్ బ్రేకర్లను (వేగ నియంత్రకాలను) ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్య ఉద్దేశ్యం:స్కూలు పిల్లలు మరియు పాదచారుల భద్రతను నిర్ధారించడం. అతి వేగాన్ని నియంత్రించి ప్రమాదాలు జరగకుండా చూడటం. కావున, వాహనదారులు ఈ విషయాన్ని గమనించి, స్పీడ్ బ్రేకర్ల వద్ద వేగాన్ని తగ్గించి, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించవలసిందిగా కోరుతున్నాము."అతివేగం – ప్రమాదకరం""నిదానమే ప్రధానం – సురక్షిత ప్రయాణం"

***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.